నిబంధనలు అతిక్రమిస్తే ఇబ్బందులు తప్పవు

- అధికారులు పార్టీలకు అతీతంగా పనిచేయాలి
- ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దు
- ఒత్తిడి ఉంటే సెలవుల్లో వెళ్లిపోండి
- ఆ పార్టీ నాయకులతో చెప్పించాలనడం ఏమిటి?
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆగ్రహం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

కౌతాళం: అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే ఇబ్బందులు పడతారని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హెచ్చరించారు. శనివారం ఎంపీపీ అమరేష్ అధ్యక్షతన కౌతాళం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు పార్టీలకు అతీతంగా పనిచేయాలని, ఎవరో చెప్పిన మాటాలకు తలొగ్గితే ఇబ్బందులు పడతారన్నారు. బుక్ కీపర్లను తొలగించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని మీకు ఏమైనా సర్క్యూలర్ వచ్చిందా అంటూ మండిపడ్డారు. ఎలాంటి రిజర్వేషన్ లేకుండా ఇష్టానుసారంగా కొత్తవాళ్లను తీసుకోవడం ఏమిటని నిలదీశారు. మీకు ప్రెజర్ ఉంటే సెలవుల్లో వెళ్లిపోండి.. అంతే కాని ఆ నాయకునితో చెప్పించండంటూ.. మీరే వారి వద్దకు రాయబారానికి పంపడం ఏమిటని ఏపీఎం రాజశేఖర్, ఏపీఓ జుబేర్ అహ్మద్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు వారికి ఇన్‌చార్జ్ ఎవరో తెలియక.. వారే సందిగ్ధంలో ఉన్నారన్నారు. మీరు నాయకులను కలిరండి అంటూ ఉచిత సలహాలు ఇస్తే స్పీకర్ ఫిర్యాదు చేస్తామని, అవసరం అయితే కోర్టుకు వెళతాం అంటూ హెచ్చరించారు.

నాయకులకు ఏమి కాదు.. బాధపడాల్సింది అధికారులే

నాయకులకు ఏమీ కాదు.. బాధపడాల్సింది అంతా అధికారులే.. రేపు కోర్టు చుట్టూ తిరగాల్సింది కూడా అధికారులే అని, దీనిని దృష్టిలో ఉంచుకోవాలని ఎమ్మెల్యే హితవుపలికారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పార్టీలకు అతీతంగా పనిచేస్తే ఎలాంటి ఇబ్బందులు రావన్నారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని సూచించారు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఏవరిపైనా కక్ష సాధింపు చర్యలు తీసుకోలేదని గుర్తు


ఎంఈఓను సన్మానిస్తున్న దృశ్యం

చేశారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ నాయకులు కూడా ఎన్నో పనులు చేయించుకున్నారని చెప్పారు. ఎమ్మెల్యేగా 15సంవత్సరాలు పూర్తి చేసి మరో 5సంవత్సరాల కోసం ప్రజలు నన్ను ఎన్నుకున్నారని తెలిపారు. అందుకే నియోజకవర్గంలోని వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించండి

అధికారులు సమస్యలపై స్పందించాలని ఎమ్మెల్యే సూచించారు. పునరావృతం కాకుండా సభ్యులు చెప్పిన సమస్యలను నోట్ చేసుకుని మరో సమావేశానికి వచ్చేలోపు పరిష్కారం చూపాలని ఆదేశించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలువురు విద్యుత్ స్తంభాలు, కరెంటు సమస్యపై ఏఈని నిలదీశారు. విద్యుత్ సమస్యలు మండలంలో తీవ్రంగా ఉన్నాయని ఈ సమస్య గత కొన్ని నెలల నుంచి వస్తున్న ఎందుకు పరిష్కారం చూపడం లేదని ట్రాన్స్‌కో ఏఈ నర్సన్నపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పని తీరు మార్చుకోవాలన్నారు. బదినేహాల్, కౌతాళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కాంపౌండ్ వాల్, షెడ్ అడిగారని ఉన్నత అధికారులతో చర్చించి ప్రతిపాదనలు పంపి పూర్తి చేస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు.

ఎంఈఓకు సన్మానం

ఎంఈఓ–2గా పనిచేస్తున్న శోభారాణి వరుసగా రెండుసార్లు ఉత్తమ సేవా పురస్కారం పొందడంతో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ అమరేష్, ఎంపీడీఓ సుబ్బారాజు, జెడ్పీటీసీ రాధప్రియదర్శినిలు సన్మానించి అభినందనలు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు బుజ్జిస్వామి, లిఖిత, కోఆప్షన్ మెంబర్ మహబుబ్‌సాబ్, డాక్టర్లు, బాలమురళీకృష్ణ, ఇమ్మానియేల్, పావని, వ్యవసాయాధికారి శేషాద్రి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కౌతాళం మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి


మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని సన్మానిస్తున్న ఎర్రకోట జెడ్పీ స్కూల్ చైర్మన్ కురవ రాఘవేంద్ర

ఎమ్మిగనూరురూరల్: కొత్తగా ఎన్నికైన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి భోజనం అందేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. మండలంలోని ఎర్రకోట జిల్లా పరిషత్ పాఠశాల, రాళ్లదొడ్డి ఎంపీపీ స్కూల్, బనవాసి ఎంపీయూపీ స్కూల్స్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్ల ఎంపిక శనివారం జరిగింది. ఎర్రకోట పాఠశాలలో పోలీస్ బందోబస్తు మధ్య ఓటింగ్ జరిగింది. ఎస్ఎంసీ చైర్మన్‌గా కురవ రాఘవేంద్ర, వైస్ చైర్మన్‌గా మాదిగ సంజీవమ్మ ఎన్నికయ్యారు. అలాగే రాళ్లదొడ్డి ఎంపీపీ స్కూల్ చైర్మన్‌గా బోయ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా బోయ రాజశేఖర్లు, బనవాసి ఎంపీయూపీ స్కూల్ చైర్మన్‌గా రవిఆచారి, వైస్ చైర్మన్‌గా రవికుమార్లు ఎన్నికర్యారు. ఎర్రకోట జెడ్పీ స్కూల్ చైర్మన్ కురవ రాఘవేంద్ర ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని కలిసి శాలువ కప్పి, పూలమాల వేసి సన్మానించారు. ఎంపీపీ గొల్ల కేశన్న, కడిమెట్ల సర్పంచ్ మారెప్ప, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

అనాథలకు నిత్యావసర సరుకుల అందజేత


అనాథ ఆశ్రమ నిర్వాహకులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో ఏపీడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఆసంఘ నాయకులు స్థానిక పూలే, అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ బాలల సంరక్షణ కేంద్రానికి నిత్యావసర సరుకులను అందజేశారు. అంతకు మునుపు స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, పద్మశ్రీమాచాని సోమప్ప విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సోమప్ప సర్కిల్ వద్ద ఏపీడబ్ల్యూజే పతాకాన్ని సంఘ న్యాయసలహాదారులు అష్రాఫ్, దేవేంద్రరెడ్డిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, ఏపీడబ్ల్యూజే నాయకులు శ్రీనివాసనాయుడు, చిన్న ఆకుల నాగరాజు, పరమేశ్వర, జాలవాడి బాషా తదితరులు పాల్గొన్నారు.

బంగారు కమ్మల అప్పగింత


ప్రయాణికురాలికి బంగారు కమ్మలు అందజేస్తున్న ఆర్టీసీ కానిస్టేబుల్

ఎమ్మిగనూరుటౌన్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న బంగారు కమ్మలను వెతికి ప్రయాణికురాలికి ఆర్టీసీ కానిస్టేబుల్ విజయ్‌కుమార్ అందజేసి నిజాయితీ చాటుకున్నాడు. శనివారం డోన్ పట్టణానికి చెందిన సువర్ణమ్మ కోడుమూరు నుంచి ఆర్టీసీ బస్సులో ఎమ్మిగనూరుకు వచ్చింది.అయితే తన రెండు జతల బంగారు కమ్మలున్న బాక్స్ బస్సులో పడిపోవడంతో చూసు కోకుండా దిగిపోయింది. తరువాత గుర్తించి బస్టాండ్‌లో అధికారులకు తెలియజేసింది. దీంతో డిపోలో వెళ్లిన బస్సులోకి ఆర్టీసీ కానిస్టేబుల్ వెళ్లి వెతికి ఏడీసీ గడ్డంరాజుతో కలిసి బాధితురాలికి అప్పగించారు. దీంతో కానిస్టేబుల్‌ను బాధితురాలు, సిబ్బంది అభినందించారు.

కోడుమూరు రోడ్డును పునర్నిర్మించాలి

ఎమ్మిగనూరుటౌన్:ఎమ్మిగనూరు నుంచి కోడుమూరు వరకు శిథిలావస్థలో ఉన్న ప్రధాన రహదారిని పునర్నిర్మించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, నాగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని కర్నూలుకు వెళ్లే రహదారిలోని శివసర్కిల్‌లో గుంతలమయమైన రోడ్డు శిథిలమైన రోడ్డును పరిశీలించారు. కావడంతో చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు హుసేని, శ్రీనివాసులు,ఆంథోని, అరుణ్, ఆమోసు, రామాంజినేయులు పాల్గొన్నారు.

రజకుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న గురుశేఖర్

ఆదోని రూరల్: రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురుశేఖర్, జిల్లా అధ్యక్షుడు సి.ముక్కన్న డిమాండ్ చేశారు. శనివారం వారు స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదోని డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులపై దాడులు, మహిళలు, బాలికలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు. వీటిని అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘ నాయకులు ఈరన్న, చిదానంద, మహేష్, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం సీఐగా అశోక్‌కుమార్



కౌతాళం: స్థానిక పోలీస్టేషన్‌ను గత ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో అప్‌గ్రేడ్ చేసింది. అయితే ఇప్పటి వరకు ఇక్కడికి సీఐని నియమించలేదు. ఎన్నికలు రావడంతో ఎస్ఐ యే విధులు నిర్వహించారు. కాగా అప్‌గ్రేడ్ అయిన తర్వాత మొదటి సీఐగా ఎస్.అశోక్‌కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.

పిక్ ప్యాకెటర్ల అరెస్ట్

ఆదోని అర్బన్: పట్టణంలోని టూటౌన్ పోలీసులు శనివారం ముగ్గురు పిక్ ప్యాకెటర్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిరుపాల్ తెలిపారు శుక్రవారం ద్వారకా సినిమా హాల్లో ఆదోని పట్టణానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి నుంచి పర్సును కొట్టేశారు. ఆయన ఫిర్యాదు మేరకు శనివారం ముగ్గురు పిక్ ప్యాకెటర్లను గుర్తించి అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.8 వేలు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో ఇద్దరు అనంతపురం జిల్లా వారు కాగా, మరొకరు పట్టణంలోని గొలిపేట వాసిగా గుర్తించామని చెప్పారు.

భక్తిశ్రద్ధలతో శనిదోష పరిహార పూజలు


శనీశ్వరుడికి తైలాభిషేకం చేస్తున్న పండితులు

ఆదోని అర్బన్: శనిత్రయోదశి సందర్భంగా శనివారం మంగరాయ కాలనీలో వెలిసిన మంగరాయ ఆంజనేయస్వామి సన్నిధిలో శనిదోష పరిహార పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ మేనేజర్ కొప్రేష్ ఆధ్వర్యంలో మంత్రాలయం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ శ్రీపాదులవారి ఆదేశాల మేరకు ఈ ఏడాది అర్ధాష్టమ, అష్టమ, ఏలినాటి శని, శనిదోషములతో కష్టాలు, అనారోగ్యం తదితర సమస్యలు అనుభవిస్తున్న కర్కాటక, మీన, వృశ్చిక, మకర రాశుల వారితో వేద పండితులు గరుడాద్రి దత్తాత్రేయ, అక్షయ కుమార్ దోష పరిహార పూజలు జరిపించారు. ముందుగా మంగరాయ ఆంజనేయస్వామికి ఫల పంచామృతాభిషేకం, తైలాభిషేకం, మహా మంగళహారతితో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులు తెచ్చిన నువ్వుల నూనెతో శనీశ్వరస్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఆదోని అర్బన్: శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా రణమండల కొండలో వెలిసిన శ్రీ రణమండల ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ నిర్వాహకుడు టి.జి.పాండురంగయ్యశెట్టి ఆధ్వర్యంలో స్వామివారికి కార్తీకమాస నిత్యప్రసాద సేవా సమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కౌతాళం: మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలకు శనివారం భక్తులు అధికంగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. దీంతో స్వామి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. మండల కేంద్రంతో పాటు అగసలదిన్నె, సుళేకేరి, ఎరిగేరిలో వెలసిన పులిగట్టు ఆంజినేయస్వామి దేవాలయాల్లో స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

ఉరుకుందలో భక్తుల సందడి

కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రెండో శనివారం ఉరుకుంద ఈరన్నస్వామిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుంచే తరలివచ్చారు. దీంతో స్వామి క్షేత్రంలో సందడి నెలకుంది. ఉదయం నుంచే భక్తులు క్యూలైన్‌లో నిలబడి స్వామిని దర్శించుకున్నారు.

ఘనంగా జీవేశ్వరస్వామి జయంతి

ఆదోని అర్బన్: స్వకుళసాలి మూలపురుషుడైన శ్రీ భగవాన్ జీవేశ్వరస్వామి జయంతి మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్వకుళసాలి సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబాభవానీ దేవాలయంలో వెలిసిన స్వామికి పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం ట్రాక్టర్‌లో స్వామి ఉత్సవమూర్తిని ఊరేగించారు.

మహిళలు ఆర్థికంగా రాణించాలి


మాట్లాడుతున్న జడ్జి యజ్ఞ నారాయణ

ఆదోని రూరల్: మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. శనివారం బంగారు బజారులోని వీరశైవ కల్యాణ మండపంలో వితంతు మహిళలకు అందుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇచ్చే పథకాలతో చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా రాణించాలని సూచించారు. పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆదోని వన్‌టౌన్ సీఐ శ్రీరామ్, న్యాయవాదులు శివకుమార్‌స్వామి, సుబ్బన్న, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికలు మళ్లీ వాయిదా

గోనెగండ్ల : పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ) ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి. మండలంలో 55 పాఠశాలలుండగా ఈనెల 8న 52 స్కూళ్లలో జరిగాయి. అలువాల ఎంపీపీఎస్(ఎస్సీ) పాఠశాల, ఎర్రబాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్(మెయిన్) పాఠశాలలో కోరం లేనందున ఎన్నిక వాయిదా పడగా శనివారం ఉదయం మళ్లీ ఎన్నికలు జరిగాయి. అయితే అలువాల పాఠశాలలో కోరం లేకపోవడం, ఎర్రబాడు పాఠశాలల్లో రాజకీయ పార్టీ నాయకులు జోక్యం చేసుకోవడంతో అధికారులు ఎన్నికలను మళ్లీ వాయిదా వేసినట్లు ఎంఈఓలు రామాంజినేయులు, నీలకంఠలు తెలిపారు.

ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

ఆదోని సెంట్రల్: మండలంలో ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. శనివారం 7 పాఠశాలల్లో జరిగిన ఎన్నికల్లో 5 పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా 2 పాఠశాలల్లో వాయిదా పడినట్లు మండల విద్యాధికారి–2 శ్రీనివాసులు తెలిపారు. సంతేకుడ్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హానవాళు ప్రాథమిక పాఠశాల, సుల్తానపురం ప్రాథమిక పాఠశాల, సలకల కొండ ప్రాథమిక పాఠశాల, కొత్తూరు ప్రాథమిక పాఠశాల, పట్టణంలోని ఆర్ఆర్ లెబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరిగాయన్నారు. ఇందులో సంతెకుడ్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో ఎన్నికలు వాయిదా పడినట్లు తెలిపారు.

ఆదోని రూరల్: మండలంలోని హానవాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పీఎంసీ వైస్ చైర్మన్‌గా పి.హుసేనమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూలమాలలు వేసి సన్మానించారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు

ఆదోని రూరల్: గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతంగా జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఇస్వీ ఎస్ఐ నాగేంద్ర హెచ్చరించారు. శనివారం రాత్రి మండలంలోని మదిర గ్రామంలో ప్రజలతో సమావేశమయ్యారు. అనంతరం ఇస్వీ గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు.

కమిషనర్ విస్తృత పర్యటన

ఆదోని టౌన్: పట్టణంలోని 40వ వార్డు బోయగేరిలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. పర్వతాపురం మారెమ్మవ్వ దేవాలయం సమీపంలోని గుంతలు పడిన రోడ్లను పరిశీలించారు. నీటి తొట్టెలకు మూతలు లేదా, బట్టతో చుట్టాలని ప్రజలకు సూచించారు. ఏఈ రాజశేఖర్, నాయకులు దుర్గప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.

పొలం విషయంలో ఘర్షణ

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని కోటేకల్ గ్రామంలో దాయాదులైన బారికి గోవిందు, బారికి వెంకటేష్ కుటుంబాల మధ్య పొలం విషయంలో గతంలో వివాదం నడుస్తోంది. ఈ విషయంపై శనివారం రాత్రి ఇరు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరిగి ఒకరిపై ఒకరు కట్టెలతో దాడులు చేసుకున్నారు. దీంతో ఎనిమిదికి గాయాలుకాగా చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రూరల్ శ్రీనివాసులు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం గోవిందు, వెంకటేష్‌లను మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పద్ధతి మార్చుకోకపోతే జిల్లా బహిష్కరణ


రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ శ్రీరామ్

ఆదోని అర్బన్: రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే జిల్లా బహిష్కరణ చేస్తామని వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ హెచ్చరించారు. పట్టణంలోని రౌడీ షీటర్లకు స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వరాదని, ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించేవిధంగా ప్రవర్తించరాదన్నారు. రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని మార్చుకుని మంచి ప్రవర్తనతో బతకాలన్నారు. పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆదోని టౌన్: కోల్‌కత్తా నగరంలో ఓ వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బాధితురాలికి న్యాయం చేయాలంటూ డాక్టర్లు, వైద్యసిబ్బంది, విద్యార్థి సంఘాల నాయకులు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. శనివారం ఆదోని పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, మాతాశిశు సంరక్షణ ఆస్పత్రి వైద్యు లు, వైద్యసిబ్బందితో పాటు ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌ల వైద్యులు ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్ప త్రి నుంచి నిరసన ప్రదర్శనగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లారు. సర్వజన ఆస్పత్రిలో వైద్యు లు సూపరింటెండెంట్‌కు, మాతాశిశు సంరక్షణ ఆస్పత్రిలో ఆస్పత్రి హెడ్‌కు వినతి పత్రాలు అందించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సీనియర్ డాక్టర్లు అబ్దుల్ అహ్మద్, పావని, కృష్ణగోపాల్, మనోజ్‌కుమార్, పద్మకుమార్, ఎస్ఎఫ్ఐ జి ల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నందవరం : వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలంటూ స్థానిక పీహెచ్‌సీ వైద్య బృందం ఆందోళన చేసింది. నల్లబ్యాడ్జీలతో శనివారం పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. వైద్యాధికారిణి శ్రీలేఖ మాట్లాడుతూ మహిళా డాక్టర్‌పై లైంగిక దాడి చేయడమే కాకుండా ప్రాణాలు తీయడం శోచనీయమన్నారు.

ఎమ్మిగనూరురూరల్/ఎమ్మిగనూరుటౌన్: కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, అతి కిరాతకంగా హత్య చేసిన మృగాళ్లను కఠినంగా శిక్షించాలని ప్రముఖ వైద్యులు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, ఐఎంఏ ఎమ్మిగనూరు శాఖ అధ్యక్షుడు డా. వై. గౌడప్పగౌడ్, కార్యదర్శి డాక్టర్ జి.మాలకొండయ్య, కోశాధికారి

ఇసుక, మట్టి దందాలపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు: నియోజకవర్గంలో ఇసుక, మట్టి దందాలపై చర్యలు తీసుకోవాలని టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మిగనూరు సమీపంలోని హాలహర్వి చెరువు నుంచి ఇటుకల బట్టీలకు మట్టిని తరలించేందుకు రూ.50లక్షలు ముడుపులు ముట్టాయని, ఇదంతా అధికార పార్టీకే చెందిన 'ఆప్నా'వ్యాపారి డీల్ కుదిర్చాడని ఆయన ఫిర్యాదు లో పేర్కొన్నారు. అదేవిధంగా ఇసుక అక్రమవ్యాపారం, ఎర్రమట్టి తరలింపుల్లో కూడా ముడుపుల వాటాలు వేసుకున్నారన్నారు. రూ.50లక్షలు ముడుపులు ఇచ్చిన లోటును తీర్చుకునేందుకు వ్యాపారులు ఇటుకల ధరలు పెంచారని చెప్పారు. గతంలో రూ.800కు లభించే ఎర్రమట్టి (గరుసు) నేడు రూ.1200కు పెంచారని, ట్రాక్టర్ ఇసుక రూ.5వేల కు పెరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మి గనూరు నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, మట్టి దంతాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఫాక్స్ ద్వారా ఫిర్యాదు పంపినట్లు నాగేంద్రప్రసాద్ తెలిపారు.

యువకుడికి గాయాలు

ఆదోని అర్బన్: పట్టణంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ సమీపంలో శనివారం ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన వంశీ అనే యువకుడు బైకుపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. గాయపడిన అతడిని స్థానికులు వెంటనే ఆదోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేసినట్లు ఔట్‌పోస్టు పోలీసులు తెలిపారు.

అత్యాచార నిందితులను శిక్షించాలి


ఆదోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఆందోళన చేస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది


ఎమ్మిగనూరులోని సోమప్ప సర్కిల్ వద్ద నిరసన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు

డాక్టర్ ఎం.శిల్పా, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మైత్రేయి, డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి డాక్టర్లు, సిబ్బంది నిరసన ర్యాలీ ప్రారంభించి వైఎస్సార్, సోమప్ప సర్కిల్స్ మీదుగా ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. అలాగే పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక సోమ ప్ప సర్కిల్‌లో ఆందోళన చేశారు. బాధిత వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ నవీన్‌కుమార్‌గౌడ్, డాక్టర్ హేమంత్‌కుమార్, డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలి

ఆదోని సెంట్రల్: కోల్‌కతా మెడికో హత్యాచార ఘటనపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అఖండ, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఎమ్మిగనూర్ సర్కిల్ కొవ్వొత్తులతో బాధితురాలికి నివాళులర్పించి, రాస్తారోకో చేపట్టారు. నాయకులు రసూల్, వీరేష్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని సెంట్రల్: కలకత్తాలో మెడికో మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో దోషులను కఠినంగా శిక్షించాలని కొవొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

వైద్యురాలికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

ఎమ్మిగనూరుటౌన్: కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థిని మృతికి సంతాపంగా శనివారం రాత్రి మహిళా సమాఖ్య, సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సోమప్ప సర్కిల్ సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, భాస్కర్‌యాదవ్, బీటీ చిన్నన్నలు మాట్లాడారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి


మార్కెట్‌యార్డులో రైతులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆదోని అర్బన్: వర్షం కారణంగా మార్కెట్ యార్డులో ఉంచిన దిగుబడులు నష్టపోయిన రైతులకు క్వింటాకు రూ.7 వేలు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదోని మార్కెట్‌యార్డుని శనివారం వైఎస్సార్‌సీపీ ఆదోని పట్టణాధ్యక్షులు బి.దేవాతో పాటు పలువురు నాయకులు సందర్శించి రైతులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. శుక్రవారం సాయంత్రం వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దాదాపు 285 బస్తాలు వేరుశనగకాయలు తడిచిపోవడంతో నష్టం వాటిల్లిందన్నారు. అనంతరం సెక్రటరీని కలిసి సమస్యను వివరించారు. కూటమి ప్రభుత్వం ఈ నష్టానికి సమాధానం చెప్పాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ టౌన్ సెక్రటరీ వై.పి.గంగాధర్, కల్లుపోతుల కోదండ, టౌన్ సెక్రటరీ తాయన్న, లక్ష్మీనారాయణ, నగేష్‌బాబు, మోహన్, అయ్యప్ప, మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

బొలెరో ఢీ.. వ్యక్తికి గాయలు

ఎమ్మిగనూరురూరల్: పట్టణ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద శనివారం బొలెరో వాహనం ఢీకొనడంతో కురవ వెంకట్రాముడు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మండల పరిధిలోని చెన్నాపురం గ్రామానికి చెందిన కురవ వెంకట్రాముడు బైక్‌పై ఎల్ఎల్‌సీ కాలువ నుంచి ఎమ్మిగనూరు వైపు వస్తుండగా ఆదోని నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది. గాయపడ్డ అతడిని చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కూటమి

ఆదోని టౌన్: గత ఎన్నికల్లో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రగల్బాలు పలికిన ఎన్‌డీఏ కూటమి నాయకులు అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రమేష్‌యాదవ్ ఆరోపించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటమి నాయకులు మధ్యాహ్న భోజన పథకం, రేషన్‌షాపులు, ఇసుక, గరుసు, గ్రావెల్ పంపకాల కోసం ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకోవడం విచారకరమన్నారు. టీడీపీ కార్యకర్తలకు పథకాల పంపకాలపై బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పట్టించుకోవడంలేదని, అన్యాయం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆరోపించడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇసుక ఫ్రీ అంటూ మాయమాటలు చెప్పి, ఇప్పుడు గతంలో కన్నా అధిక ధరకు విక్రయిస్తున్నారన్నారు. గత వైఎస్సార్‌సీపీ పాలనలో ఇసుక ఒక లారీ రూ.17 వేలు ఉండగా, నేడు కూటమి హయాంలో రూ.22 వేలు ధర పలుకుతోందని విమర్శించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షుడు మారుతి, నాయకులు సాయినాథ్, నాగరాజుయాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

మంత్రాలయం : మండలంలోని రచ్చుమర్రి మోడల్ స్కూలు హాస్టల్‌లో చనిపోయిన పార్వతి మృతి కారణాలను బయటపెట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ పరిధిలో విద్యాసంస్థల బంద్‌ను విజయవంతంగా చేపట్టారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నాకు దిగారు. సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న, షాబీర్ బాషా మాట్లాడుతూ 10వ తరగతి చదువుతన్న విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని మృతి చెంది 13 రోజులు కావొస్తున్నా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. అనంతరం వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్రకు అందజేశారు. సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి థామస్, జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, వీరేష్, నాయకులు దివాకర్, మైకేల్, రాము, వీరేష్ పాల్గొన్నారు.

జీనియస్ గ్లోబల్ స్కూల్‌ను సీజ్ చేయాలి

గోనెగండ్ల : మండల కేంద్రంలోని జీనియస్ గ్లోబల్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతోందని, ఉన్నతాధికారులు స్పందించి ఆ పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్, రాజేష్, మహేంద్ర, మునిస్వామి, వీరేష్, నరసన్న యాదవ్, ఉసేని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఎమ్మిగనూరు– కర్నూలు ప్రధా న రహదారిపై ధర్నా చేపట్టారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు
97054 44304 (ఆదోని)
70750 09147 (ఎమ్మిగనూరు, మంత్రాలయం)
Office mail : sakshiknladvt@gmail.com